జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930

Regd. No. H NL. 18

సంపుటి: 59 సంచిక: 10

11-3-1988

శుక్రవారం

12 పేజీలు రూపాయి

రంగారెడ్డిలో పరాభవం- పిసిసి మార్పుకు ఆటంకం!

రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో తెలుగుదేశం విజయం ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుకు ఎక్కడలేని ఆత్మ విశ్వాసాన్ని చేకూర్చిపెట్టింది. వారు హించనంత మెజారిటీ రావడంతో, తెలుగుదేశం వర్గాలు ఆనందోత్సాహాలలో మునిగి పోయాయి. రంగారెడ్డి జిల్లాపై మొదటి నుంచి తెలుగుదేశానికి పెద్ద ఆశలు లేవు. 1983 ఎన్నికలలోనే 6 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్‌కు అందించిన జిల్లా ఇది. హైదరాబాదు సిటీకి దగ్గరగా వుండడం; పరిశ్రమలు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే మధ్యతరగతి ప్రజానీకం శివారు పట్టణాలలో అధికంగా నివసించడంతో ఇక్కడ కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తుంటాయి. అందువల్లనే 6 పట్టణాలను ఒక్కసారి మునిసిపాలిటీలుగా మార్చి, ఆ ఓట్లను జి. ప్ర. ప. పరిధినుంచి తొలగించింది ప్రభుత్వం. ఆ ఆరు మునిసిపాలిటీలూ మొన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ పరమైనాయి.

రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ఓటమికి తెలుగుదేశం కృషికంటే, కాంగ్రెస్‌వాదుల విద్రోహచర్యలే ప్రధాన కారణం. పిసిసి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు జిల్లా

హైదరాబాదు లేఖ

నాయకులలో పలువురిని విస్మరించి. ఒక వర్గం వారికే మండల సీట్లన్నీ అప్పచెప్పారు. ఈ అలుకతో పలుకుబడి కలిగిన రెడ్డి నాయకులందరూ కాంగ్రెస్ ఓటమికి కృషిచేశారు. వారిని కలుపుకోవడానికి వెంగళరావు ప్రయత్నించలేదు. కనీసం ప్రచారానికికూడా పిలువలేదు.

దానికితోడు పిసిసి అధ్యక్షుడుగా వెంగళరావును అపఖ్యాతిపాలు చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్‌లోని రాజశేఖర రెడ్డి, జానారెడ్డి వరదరెడ్డిలు ఒక కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడానికి ధన, వస్తు, వాహనాలన్నీ వినియోగించారని ఒక ఆరోపణ వుంది. ఈ ఎన్నికలలో ఓటమి ద్వారా పిసిసి నాయకత్వం మార్పును సత్వరం చేయడం, కొత్త ఏర్పాటులో వెంగళరావు వర్గీయులెవరికీ మాట చెల్లుబాటు కాకుండా చేయడం ఈ విద్రోహ చర్యకు కారణమంటారు.

వెంగళరావుకుకూడా పి సి సి పదవిపై మోజు తీరిపోయింది. రాజీవ్‌గాంధీ దిగిపొమ్మని చెప్పే క్షణంకోసం ఎదురుచూస్తున్నాడాయన. ఆ తర్వాత పిసిసికి ఎవర్ని నియమిస్తారు అన్న విషయంలోకూడా పెద్ద ఆసక్తి కనబరచడంలేదు. తనకు ఎవరైనా ఒకటేనని నిర్లిప్తత వ్యక్తం చేస్తున్నారు. తాను పి సి సి అధ్యక్షుడుగా వుండగానే ఎన్. టి. రామారావు పతనం చూడాలన్న అభిలాష ఆయనలో బలీయంగా వున్న

—కొరవ 7 వ పేజీలో



రాజకీయ గూండాగిరికి కలెక్టర్ స్వస్తిపల్కుతున్నాడు!

[illegible]

దర్గామిట్ట దురాక్రమణల తొలగింపు

నిజమైన పేదలు నీడలేనివారు కాకుండా చూస్తేనే ఈ సాహసోపేత నిర్ణయానికి రాణింపు!

[illegible]

...స్థలాలు ఒకోటిలో ఉంటున్నా దక్క... సి పి ఎం స్థానిక నాయకులు మొత్తం స్థలాన్ని దురాక్రమించి లేనివారికి ... అమ్మకం పెట్టారు. వారు పదిపరకలు కాని, వేలల్లో ధరలకు అమ్మారు. ఈ దేయం మార్పిడితో కొన్ని లక్షల రూపాయల వ్యాపారం నడిచింది. ఇప్పటికైనా కాపు రాలు వున్న వారిలో ముప్పాతిక భాగం పేదలుకారు. వేల రూపాయలు ముడుపు చెల్లించి కొనుక్కున్న మధ్యతరగతికుటుం బీకులు. తాము కొన్నస్థలం సర్కారుదని అన్న చింతే లేకుండా శుభ్రంగా మిద్దెలు, మేడలు కట్టేశారు.

పేదన్నింటికీ పోసువు గ...స్థలాన్ని రెండు మూడు నెలల క్రితం సి పి ఎం స్వాధీనం చేసుకున్నదట. దాంట్లో దాదాపు 300 మందికి వారే పంపకం పెట్టారు. ఈ గుత్తాధిపత్యం కొందరు తెలుగు నాయకులకు గిట్టలేదట. వారూ భాగం అడిగినట్లున్నారు. ఇద్దరికీ ...

[illegible]

పినాకిని తీరం

ప్రచారమూ

ప్రమాదమే!

రాజకీయాలలో పదవుల నియామకాలు, తీసివేతలు జరిగిపోయిన తర్వాత పత్రికలలో వార్తవస్తే సరేగాని, ముందుగా రావడం చాలా ప్రమాదకరం. అందులో అధికారంలోవున్న కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి ముందుగా ప్రచారంజరగడం ఆయా వ్యక్తులకు తీరని నష్టం జరగడంగానే వుంటుంది; అటువంటి వార్తలు వారి జీవితాలతో చెలగాట మాడుతున్నట్లు వుంటాయి.

సోమవారంరోజు మా ... అందింది; సంతకం తెలియడంలేదు. దాని సారాంశమేమిటంటే జనార్దనరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమింపబడతో...

[illegible]

...ప్రత్యేకంగా లేకుండా ... ఈ వ్యతిరేకులకు ... లేదు; అట్లాటేసీవారిని నిందించనూలేము; కాంగ్రెస్ రక్తంలోకలిసిపోయిన సంస్కృతి సాంప్రదాయాలకు అవి భిన్నమేమీకాదు.

విచిత్రమేమిటంటే జనార్దనరెడ్డికి ఈసంగతి తెలియదట; ఈ వార్త పత్రికలలో వచ్చినప్పటినుండి ఆయన ... లో వున్నారు; మొన్నొకపూట నెల్లూరును తొంగిచూచిపోయారు. ఈవార్త సంగతి అయన్నడిగితే ఢిల్లీ మిత్రులో నాకేమీ తెలియదు అంటారు. నాకు తెలియకుండా నన్ను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించడమేమిటి అని ఆయన విస్తుబోతున్నాడు. వెంగళరావుగారుకూడా దూరాయనైనా ఈనతో ఈమాట అనలే దన్నారు. ఈ వార్తలో నిజముంటే, ...

[illegible]

—తరువ 10 వ పేజీలో

—తరువ 8 వ పేజీలో

• సంస్మరణ •

జననం : 22-9-1960

నిర్యాణం : 19-3-1987

డాక్టర్ కమల

స్వర్గస్తురాలై 19-3-88 నాటికి యేడాది నిండింది.
ప్రథమ వర్ధంతి సందర్భంలో నిన్ను సంస్మరిస్తూ.

అరుగుంట సుందరరామిరెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

జమీన్‌రైతు

పొదుపు ప్రయత్నం

రాష్ట్రంలో ప్రణాళికేతర వ్యయం అదుపుచేయడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గట్టిప్రయత్నం చేస్తున్నారు. అధికారులు, మంత్రులతోకూడిన మూడు వేర్వేరు కమిటీలు ఖర్చు తగ్గింపుకు తీసుకోవలసిన చర్యలు పరిశీలిస్తున్నాయి. దాదాపు నెలరోజులు నుంచి తలబ్రద్దలుకొట్టుకుంటున్నా, వారికి మార్గోపాయం తోచినట్లులేదు.

రాష్ట్ర బడ్జెట్‌లో నీటిపారుదల, విద్యుత్, ఇళ్ళ నిర్మాణం వంటి అభివృద్ధి పథకాలకు పెట్టేఖర్చును ప్రణాళికావ్యయం అంటారు. దీనిలో అధికభాగం కేంద్రం నుంచి అందుతుంది. జీతాలు, నాతాలు, మంత్రుల పర్యటనలు, అధికార్ల ఖర్చులు, ఎన్నికలు, ప్రభుత్వ ఉత్సవాలు, స్టేషనరీ, ప్రింటింగు, పత్రికాప్రకటనలు తదితరమైనవి ప్రణాళికేతర వ్యయంక్రిందకు పరిగణనకు వస్తాయి. వీటిని రాష్ట్రమే సమకూర్చుకోవలసి వుంటుంది. ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రోడ్డుపన్ను వగైరాలద్వారా లభించే వందలాది కోట్ల రూపాయలను ప్రభుత్వాలు ప్రణాళికేతర వ్యయానికే వినియోగిస్తాయి.

ఎన్. టి. రామారావు అధికారంలోకి వచ్చినతర్వాత ప్రణాళికేతర వ్యయం రెట్టింపు అయింది. ఒక్క సబ్సిడీ బియ్యానికే ఏటా 385 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగు సమాచారం పత్రిక నిర్వహణకుగాని, అన్న విజయాలపేరుతో దినపత్రికలలో పేజీలకు పేజీలుగా ఇచ్చే ప్రకటనలకుగాని సంవత్సరానికి 30 కోట్లకు మించి వ్యయమౌతుందని అంచనా. ఎన్. టి. ఆర్. హెలికాప్టరుకు, గండిపేట, అబిడ్స్, నాచారం ఇళ్ళ నిర్వహణకు ఎన్నికోట్లు పెడుతున్నారో లెక్కలేదు. మంత్రుల పర్యటనలు, అధికార్ల ఫోన్లు కూడా ప్రభుత్వానికి తలకుమించిన భారాలై పోతున్నాయి.

రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు 3600 కోట్లు ప్రణాళికేతర వ్యయమౌతూంది. దీనిలో 2500 కోట్లవరకు (దాదాపు 70 శాతం) జీతాలకే సరిపోతుంది. అది తగ్గించే ఖర్చుకాదు. ప్రణాళికావ్యయం క్రింద అభివృద్ధి పనులకు మనం వెచ్చిస్తున్న మొత్తం వెయ్యికోట్లకు మించదు. తెలుగుగంగ అయినా, విద్యుత్ ప్రాజెక్టులైనా, కొత్త స్కూళ్ళుపెట్టినా, చెరువులు కాలువలు త్రవ్వినా ఈస్వల్పమొత్తంలోనే!

ఓట్లకోసం, తన స్వంత ప్రచారంకోసం ఎన్. టి. ఆర్. చేస్తున్న దుబారాఖర్చుల్ని ప్రణాళికానిధులనుకూడా వీటికే తరలించవలసి వస్తున్నది. ఫలితంగా, అభివృద్ధికార్యక్రమాలు ఎక్కడివక్కడ నిల్చిపోతున్నాయి. జీతాలకుకూడా డబ్బులేని దౌర్భాగ్య పరిస్థితి, వెయ్యిరూపాయల ప్రభుత్వ బిల్లులుకూడా చెల్లించలేని దివాలాస్థితి దాపురించింది. ఖజానా పట్టిపోవడంతో ఇప్పుడు కళ్ళుతెరిచి పొదుపు గురించిన ఆలోచనలు చేస్తున్నారు. సబ్సిడీబియ్యం, జనతా వస్త్రాల వంటి పథకాలరద్దు, లేదా నియంత్రణవల్ల 300 కోట్ల మేరకు ఆదాచేయవచ్చని అధికార్లు సూచించారట. ఎన్టీ ఆర్ దీనికి సుతరామూ అంగీకరించడు. అధికార్ల టెలిఫోను బిల్లులు, టి.ఎ.,డి.ఎ లు, ప్రయాణ ఖర్చులు తదితరాలు నియంత్రిస్తే 150 కోట్లు మిగులుతాయని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసిందట. పుట్టగొడుగుల్లా విస్తరించిన డైరెక్టరేట్లను, కార్పొరేషన్లను రద్దుచేయాలన్నదీ ఒక ప్రతిపాదన. అంటే ప్రభుత్వంలో మంత్రులు, అధికారుల దుబారాఖర్చు 150 కోట్లుందన్నమాట. దీన్ని తగ్గించడాన్ని అధికార్లు ప్రతిఘటిస్తున్నారంటే ఏమనుకోవాలి? ప్రజల సంక్షేమానికి డబ్బు లేదంటూ, తమ సుఖాలకు ఇంత మొత్తం ఖర్చుచేసుకునే ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం అవుతుందా?

ప్రణాళికేతర వ్యయంలో పొదుపు పేరుతో అసలే అంతంత మాత్రంగావున్న సబ్సిడీలు, సంక్షేమపథకాలకు కోతపెడుతుందా. అధికార్ల, మంత్రుల విలాసాలను తగ్గించి ఆదాచేయడం ఉత్తమ మార్గం. ఎన్టీఆర్ కూడా తన స్వంత ప్రచారార్భాటానికి ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడం మానుకోవాలి. అందరికంటే ముందు తాను పొదుపు పాటించి, తన క్రిందివారికి ఆదర్శంగా వుంటేనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి. తన ఖర్చు కోట్లల్లో, ఇతరులు పైసలలో పెట్టాలంటే కుదరదని గ్రహించాలి [illegible]

జమీన్‌రైతు
11-3-1988

నెల్లూరు ముచ్చట్లు
(విమర్శకుడు)

గొడుగుల పశువుల డాక్టరు

సనువాలిపాళెంలో ఒకఆవుకు ఉప్పవదం జబ్బుచేసి డాక్టరుకోసం వరుగెత్తారు 15 మైళ్ళు. దూరం, బండి సిద్ధం చేయమన్నారు. రెండురోజులు కాచుకోనివుండి, వుండి ముగించుకున్నారు దొరవారురాక. ఈ గ్రామానికి ఇది రెండో పర్యాయం. ఈ శాస్తి. ఓ శైలాంగమా! పశువుల డాక్టరు మీ కోసరం కాదయ్యా వుండేది. పట్నవాసాల్లోవుండే అధికార్ల కుక్కల జాడ్యాలు బాగుచేయడానికని ఇటీవలనే తెలుసుకోండి.

తుదకం-గండవరం

గండవరం గ్రామమందే జిల్లా రైతు సంఘం కార్యదర్శిన్నీ - హరిజన సెక్రటరిన్నీ-రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుడున్నూ - నేడు జిల్లా కాంగ్రెసు అధ్యక్షను అయినవాడున్నూ (ఇవియాంటులు నే వస్తున్న వడవవని పట్లిక సమ్మకం) శాబోయ్యే జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగానున్నూ అయినవారు [illegible] గారికి. ఇటువంటి అధికారాన్నంది అటు వ్యర్థంగా తీసివేయాలనే ఉంటారు పెళ్లారెడ్డిగారికి దివాన యోగ్యమైన పెద్ద గౌరవం.

ఆంధ్ర రైతు సంఘం వారు రాష్ట్ర రైతు అధ్యక్షుని అధ్వర్యం క్రింద 6 తేది

50 ఏళ్ల క్రితం
ఈ వారం

గండవరంలో అడుగుపెడితే ఎవరైనా పలికిన దిక్కున్నదా! ఒకవేళ కేసురెడ్డి గారు అనాదు మిత్రుడు కనగల రామయ్యను జిల్లాకాంగ్రేసు మెంబరుగా చేయడానికి పొందిన ప్రాంత ప్రాంటియర్ కు పోయినా మర్యాద-తిండి దిక్కులైనా ఏర్పాటు చేసిపోయి వుండే బాగుండేది.

మంచినీరు - ముంగమూరు

ముంగమూరుకు మంచినీరు లేక రెండుమైళ్ళు వైతరణీ నది దాటివచ్చి తెచ్చుకోవాలె. అరదినంపని ఒక్క కడవ తెచ్చుకోడానికి, పొద్దస్తం కూలినాలిలో పనిచేసే పేద దిక్కుమాలిన వారి బాధ్యతలు దాతల్లారా! ఈవంటి పాత్రదానాలు కోసరం వెతుకులాట: రామేశ్వరం బాటల్లో ఓ మైళ్ళు [illegible] కోనేరుసత్రం కట్టించిన పెద్దల సంతతి వారికిదా పెదు ధర్మదీక్షలు తగ్గిపోతున్నదన్న మాట!

తిక్కవరపు రామిరెడ్డిగారు
25 వేల విరాళం

తిక్కవరపు రామిరెడ్డిగారును; కుమార్తెలు శ్యామలాకుమారి, కుమారి లక్ష్మీకాంతంగారలు కలసి ఆంధ్రవిశ్వవిద్యాలయ సంఘ మందిర నిర్మాణమునకు రు. 25 వేలు విరాళ మొసగి దరిలార్హులైరి. వీరు ముగ్గురిని ఆంధ్ర సెనేట్‌లో సభ్యులుగా నిర్ణయించిరి.

నెల్లూరు మున్సిపల్
ఎన్నికలు

నామినేషన్ 16-4-88
ఎన్నికలు 30-4-88

ఈ ఎన్నికలలో ఈసారి త్వరలో కాంగ్రెసు అభ్యర్థులను జిల్లాకాంగ్రెసు సంఘమువారు నిర్ణయించెదరు. వోటర్లు ముందుగా ఎవరికిని వాగ్దానములు చేయకుందురుగాకయని కోరుచున్నాము;

—మన్నేపల్లి హనుమంతరావు
టవున్ కార్యదర్శి

ఎన్టీఆర్ కీలుబొమ్మగామారిన పోలీసు వ్యవస్థ

నక్సలైట్లతో అత్మరక్షణ అని ఎన్టీ రామారావు ఇచ్చిన పున్మాతప్పి నినాదానికి రాష్ట్ర డి. జి. పి. సమర్థింపు విస్మయం కల్గిస్తుంది. మన పోలీసు యంత్రాంగం దౌర్భాగ్య స్థితికి ఇదొక మచ్చు తునక కాదా? ఎన్టీఆర్ అడుగుజాడల్లో అయన పార్టీకి కొమ్ముకాసే పోలీసు వ్యవస్థలో సామాన్య మానవుడికి రక్షణ ఎక్కడిది?

రాజకీయాల్లో ఓనమాలు తెలియని కపట కాషాయ వేషధారి చేతుల్లో అత్యున్నతమైన పోలీసు యంత్రాంగం కీలుబొమ్మ కావడం ఎంత దురదృష్టం?

బుచ్చి. -వేల్పుల కామయ్య

అగస్త్యరెడ్డికి
కవితా ప్రశంస

జంకు కళంకులేని కవి
చంద్రు డనర్గళవాక్సుధా ఝరీ

జనవాణి

సంకులభావ సంహరుడు
సద్బుధుడైన - అగస్త్యరెడ్డి వం
శాంకుర, వెంకురెడ్డి,
పిడుగట్టులగర్జిలి తిక్కన ప్రగల్భ
ధాంక కవిత్వరీతుల వెలార్చె
నపూర్వ రసోజ్జ్వలంబుగన్
తిక్కన కవితా మధువును
మక్కువమీరగ గ్రోలిన పరిణతికే,
సభలో
ఒక్కడు తన్మయులగుటను
నొక్కడు దృష్టిని మరల్పనోపడు,
ధీరా!

నెల్లూరు. - కె. నారాయణరావు

రేషన్ కార్డులు

రేషన్‌కార్డులు లేనివారు కార్డులకోసం అర్జీలు పెట్టుకొని ఎంతోకాలమైనా ఇప్పటికీ కార్డులివ్వలేదు. బియ్యం, పామోలిన్ ఆయిలు సరిగా అందడంలేదు. కోటా వచ్చినా పంపిణీఅంతాదరగా, అస్తవ్యస్తంగా వుంది. అధికార్లు చక్కదిద్దాలి.

నెల్లూరు కె. జనార్దనరెడ్డి

★



"ఆయన కాంగ్రెస్‌కు జై అంటే జనం జైకొట్టాలి. మరో పార్టీకి మారితే జనం ఆయన్ను అనుసరించాలి ఆయన మారిన పార్టీని ఒదిలేస్తే జనంకూడా వదిలేయాలి. జనమంటే ఆయన దృష్టిలో గొర్రెలు...: ఉపన్యాసాల గడ్డిమేసే గొర్రెలు"

నువ్వు బుద్ధిగా చదివి జాగుపడాలని మీ అమ్మా అబ్బా నానాయాతనలుపడి నెలనెలా డబ్బు పంపిస్తున్నారు. నువ్వు మాత్రం ఆ సేన అనీ, ఈ సేన అనీ వాగ్వివాదం లోంచి బద్దెందుకుని చెడిపోవద్దు" అంటూ మా గ్వరిగారు నన్ను హెచ్చరించిన చిన్న టెక్కలే దండేకాడు. వాడు నాకన్నా రెండేళ్ళముందు బి. కాం. డిగ్రీచేసి, ఇటీవలే ఒక నేషనలైజ్డ్ బ్యాంకులో గుమాస్తాగిరి సంపాదించాడు. ఎంత సేపూ చదువూ, ఉద్యోగం, సంపాదన అంటూ బురదలో కుమ్మరి పురుగులా బ్రతకాలని వాడి ఆరాటం.

దేశం, ప్రజలు, సమస్యలువంటి సామాజిక చైతన్యం వాడెరుగడు.

ఒక ముఖ్యమంత్రీ, అతని అల్లుడూ ఈ దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో ఒకదాన్ని స్వంత జాగీరుగాచేసుకొని, యిష్టారాజ్యంగా ఏలుతుంటే, మా గిరిగాడికి చీమకుట్టినట్టయినా తోచదు. అందుకే వాడితో వాదించటం వ్యర్థమని, "సరే, అలాగేరా, నేను ఏ సేనలోనూ చేరటంలేదు" అన్నాను. దానితో శాంతించి మా వాడు ఆ పూటకి నన్నొదిలిపెట్టేశాడు.

నిన్న మొన్నటివరకూ సదరు నిరంకుశ ముఖ్యమంత్రికి నీరాజనాలర్పించి, వంది

ఇది కథ కాదు!

మాగధుడికన్నా హీనస్థితికి దిగజారి చెక్కభజన చేసిన "నంబర్ టూ" మంత్రిగారు చివరకు ఉద్వాసన జరగ్గానే ప్లేటుమార్చి, నానా బండబూతులూ తిడుతూ ఊరూరా మీటింగులుపెట్టి చివరకు తనపేర ఒక సేనను స్థాపించారు.

అయన కాంగ్రెసుకి జై అంటే జనం కాంగ్రెస్‌కి జేకొట్టాలి. ఆయన మరోపార్టీకి మారితే జనం ఆయన్ని అనుసరించాలి. ఆయన మారిన ఆ పార్టీని ఒదిలేస్తే జనం కూడా ఒదిలేయాలి. జనమంటే గొర్రెలు, ఉపన్యాసాల గడ్డిమేసే గొర్రెలు, ఆయన గారి దృష్టిలో. ఇవన్నీ నాకుతెలియనిగాదు గానీ, గారి పువ్వుదూస్తే చదవి పూతన మంత్రిగారిపై పేస్తుంది. బాలాటి ప్రాలంబ దంలోనే ఆ గుంపులోకిదూకి ఏదో ఒక స్థానం, అది ఎంతచిన్నదైనా, దక్కదైనా సంపాదించుకుంటే ఎంతోమేలు అనిపించింది నాకు.

మర్రోజే మా ఊరికొచ్చిన మాజీ నంబర్ టూ మంత్రిగారిసభ ఏర్పాట్లకి పురి దాను. ఆయన బంధువులు, సన్నిహితులు నాకు కొద్దిగా పరిచయం వున్నవాళ్ళే. నాలాటి సజ్జనుడు యీ అవసరకాలంలో వారికి కావలసిందే. మీటింగు ఏర్పాట్లకని, నా చేతనైనంత వసూలుచేయడానికి సదరు మాజీ అభిమానులతో కలిసి తిరిగాను. వాళ్ళకి తెలీకుండా పాతికో పరకో జేబులో పడకపోలేదు. ఎటూ నాలాటి యువకేశ స్థూడెంటుకి ఉద్యోగం వచ్చేదిప్పట్లో వగటి కలే గనుక, ఈ ఊపులోనే 'లైమ్‌లైట్'లో కొచ్చేయ్యాలనుకున్నాను రాజకీయంగా.

హైదరాబాదులో మా మాజీగారి సేన మహాప్రదర్శన ఇవ్వడానికి తీర్మానించింది. బస్ మాట్లాడ్డం, వగైరా వగైరా సబ్బందు పనులకి అడ్వాన్సుగా కొంతడబ్బు చేతి కొచ్చింది. జనాన్ని (కిరాయికి కొంత)

—తరువాయి 10 వ పేజీలో

ఫిషరీస్ గిడ్డంగిని మార్చండి-
ఆ కంపునుండి విముక్తికల్గించండి!

మద్రాసు బస్టాండు వద్దవున్న ఫిషరీస్ గిడ్డంగివల్ల ఆ దారిన పోవడానికిగాని,

కోనేటిలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టకూడదా?

ఆ చుట్టుప్రక్కల వుండడానికిగాని వీలు లేకుండా పోతున్నది. ఆ వాసన దుర్భరం. ముక్కులు పగిలిపోతున్నాయి; కడుపులోని పేగులు బయటకు వస్తున్నాయి. దాన్ని ఎక్కడైనా చెరువుగట్టుకో, పెన్న తీరానికో, మరెక్కడికైనా టవున్ బయటకు తరలించకపోతే భరించలేము. కాశా హారులేకాదు, మాంసాహారులకు కూడా అక్కడికి పోయేసరికి కడుపులో కలవెరుదున్నది; వాంతి వస్తున్నది.

అది జనసమ్మర్దమైన ప్రదేశం; పస్‌వే కాబట్టి ప్రతివాహనం ఆ ముదనష్టపు కంపును చూసుకొని పోవాలి; చుట్టూ అంగళ్లు, వ్యాపార సంస్థలు; ఒకవైపు మునిసిపల్ టి. బి., బస్టాండు - రోజూ ఇన్నివేలమంది జనం ఆ దుర్గంధాన్ని, మురుగు కంపును పీలుస్తూ వుండవలసిందేనా? దారిన వచ్చేపోయే వారికి ఆ బాధ ఒకటి రెండు నిమిషాలు; వుదయం నుండి సాయంత్రం వరకు వుండేవారి పరిస్థితి ఒకసారి వూహించండి.

అక్కడున్న కోనేరు ఫిషరీస్ వారిదే. దాన్ని మునిసిపాలిటీ తీసుకొని ఒక పెద్ద వాణిజ్య సముదాయంగా అభివృద్ధి

—తరువాయి 8 వ పేజీలో

ఎన్నాళ్ళీబాధలు
-గిద్దలూరు గోపాలరావు

నెల్లూరు నగరంలో
నివసిస్తున్న నేరానికి
అనుభవిస్తున్నాం విధిగా
భరిస్తున్నాం ఓర్పుగా
రకరకాల బాధలు.
నడిరోడ్లలో
నూతుల్లాంటి గోతులు
నరుములు విరుస్తున్నాయి
నోళ్ళుతెరిచిన రాళ్ళు
కాళ్ళు కరుస్తున్నాయి
కుళ్ళిన చెత్తాచెదారం
దుర్గంధం దుర్భరం
నిర్భరంగా ముక్కులు పీలుస్తున్నాయి
ఇళ్ళముందు పందుల విహారాలు
మెదడువ్యాధిని ఆహ్వానిస్తున్నాయి
ఇళ్ళల్లో రాక్షసిదోమలు
రక్తం స్వాహాచేస్తున్నాయి
వెంగని పిరికిపాలు
దొంగలకు దారిచూపుతున్నాయి
ఇంకెన్నో వ్యథలు
ఎన్నాళ్ళీబాధలు?

తెలుగు ప్రజల
వైతాళికుడు వేమన!

నెల్లూరు వర్ధమానసమాజంవారు మొన్న 8 వ తేది వేమన జయంతిని టౌన్‌హాలు పఠన మందిరంలో ఘనంగా నిర్వహించారు.

న్యాయవాది శ్రీ మద్దాలి మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. రాజమండ్రి వాస్తవ్యులు కవిరాజ వాచస్పతి డాక్టర్ చెట్రోలు చిన్నయ బ్రహ్మకవి వేమనపై వుపన్యసించి, శ్రీ గునుపాటి ఏనాదిరెడ్డి స్మారక సన్మానాన్ని అడ్వకేటు శ్రీ గునుపాటి ఆదిశేషారెడ్డి చేతులమీదుగా స్వీకరించారు.

ఈ సందర్భంగా గణపవరం శ్రీమూర్తిరాజు కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఎన్. ఎం. సుభాని రచించిన "వేమన జీవితము-సాహిత్యము- సమగ్ర పరిశీలనము" అనే గ్రంథాన్ని దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. రమణారెడ్డి ఆవిష్కరించారు; ఆవిష్కరించడమేకాదు, ఆ గ్రంథంపై చక్కని సమీక్ష చేశారు. డాక్టర్ సుభానిగారు రచించిన ఈ సిద్ధాంత గ్రంథం వేమన పరిశోధనా గ్రంథాలలో తలమానికమని, వేమనను అన్నికోణాలలోయింత సునిశితంగా పరిశీలించినవారు వేరొకరు లేరని అభినందించారు.

డాక్టర్ సుభానిని నెల్లూరు పాలిటెక్నిక్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ కె. బి. రామిరెడ్డి సన్మానించారు. స్వర్గీయ ఆర్. ఎల్. రెడ్డికి అంకితమిచ్చిన ఈ గ్రంథం

నెల్లూరు సంగతులు

ప్రథమప్రతిని ఆర్. ఎల్. రెడ్డి ట్రస్టు సభ్యుడు శ్రీ జె. వి. రెడ్డి స్వీకరించారు. డాక్టర్ చెట్రోలు చిన్నయ కవి వేమన ఆంధ్ర ప్రజా వైతాళికుడని, ప్రజా జీవితంపై అయన ప్రభావం అమోఘమని అభివర్ణించారు.

మొల్ల జయంతి

సాహిత్య సదస్సు 13 తేది ఆదివారం సాయంత్రం6-30 గంటలకు మొల్లజయంతి

—తరువాయి 8 వ పేజీలో

ఓవర్‌బ్రిడ్జి వద్దన్నారట- పచ్చమైకంలో మతిపోయిందా?

[illegible] తెలుగుదేశం [illegible] లీడర్, [illegible] దగ్గర [illegible] తెలుగా [illegible] ఓవర్ బ్రిడ్జి [illegible] ప్రతిపాదిస్తే, [illegible] ఏది పాటించేవారని [illegible].

కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ [illegible] ప్రతిపాదన [illegible] కౌన్సిల్‌లో తీర్మానం [illegible]. దానిపై [illegible] నెల్లూరు [illegible] ఓవర్ బ్రిడ్జి [illegible] శ్రీ [illegible] బాధ్యతలు [illegible].

[illegible] కౌన్సిల్ [illegible] ప్రతిపాదిస్తే [illegible] బ్రిడ్జి [illegible] వారెవరూ [illegible] గోపాల రెడ్డి [illegible]

జిల్లావార్తలు

శ్రీనివాసులురెడ్డి [illegible] కాంగ్రెసేయులు [illegible] బ్రిడ్జి [illegible] చేయమన్నారట. [illegible] కౌన్సిల్‌లో [illegible] ఎంతమంది [illegible].

కాంగ్రెస్ వారు [illegible] బ్రిడ్జి [illegible] జనసందోహంతో [illegible] ప్రవేశ [illegible] ఆలోచించి [illegible] వారిని [illegible].

ఆత్మకూరియుల బస్టాండు గోడు

ఆత్మకూరులో [illegible] బస్టాండు [illegible] దూరంగా [illegible] వుందని తీర్మానం. ఆత్మకూరులో ఇప్పుడున్న బస్టాండు పూరిమధ్యలో వుండటం వల్ల పిల్లాపీచు, ముసలి ముతకలకు సౌకర్యంగా వుంది. అయితే [illegible] నుండి [illegible] బస్సులు [illegible]. రాత్రి సర్వీసులు, దూర [illegible]

[illegible] 10 వ పేజీలో

స్త్రీలను ఆకర్షించలేని స్త్రీల ఎగ్జిబిషన్!

''ఇల్లే సంగీతము, వంటిల్లే సాహిత్యము, పిల్లలే నా సాధనా'' అని మనంగా [illegible] చెప్పుకునే అనవాలితో నిండిన సమాజం మనది. అత్తం [illegible] మొగుడి [illegible] యువతులలో అధిక సంఖ్యాకులు విద్యావంతులు; ఇంకా చెప్పాలంటే డాక్టర్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు వున్న [illegible] వంటిల్లో మగ్గిపోయే ఇల్లాలిని సాంఘిక న్యాయం, సమానత్వం పురుషాహంకారాల నుంచి విముక్తి వంటి అంశాలపైపోరాటానికి సన్నద్ధం చేయమని మాటలు కాదు. కాని ఎక్కడో ఒక దగ్గర ప్రయత్నమారంభం కావాలిగదా. ఆ నాంది ప్రస్తావన నెల్లూరుకు సంబంధించి 'మహిళా ప్రగతి వేదిక' చేస్తున్నది.

గత సంవత్సరం ఈ వేదిక ఆధ్వర్యంలో 'మనలో సగం' అనే [illegible] పోస్టర్ల ఎగ్జిబిషన్ జరిగింది. ఈ ఏడాది 'చట్టం-మనం' [illegible]

> మనవాళ్లు ఎప్పుడు మేల్కొంటారో?

పేరుతో స్వతంత్ర పార్కు ప్రక్కనున్న శ్రీమతి [illegible] మహిళా గ్రంథాలయంలో మరొక ఎగ్జిబిషన్ నడుపుతున్నారు; 18 తేది వరకువుంటుంది.

స్త్రీకి సంబంధించి చట్టంలో వున్న మేలు కీడుల సచిత్రక విమర్శనాత్మక ప్రదర్శన ఇది. స్త్రీకి ఏమేమి హక్కులుంటాయి; వాటిని చట్టం ఎప్పుడు కాపాడుతున్నది, ఎప్పుడు [illegible]; న్యాయ వ్యవస్థ ద్వారా స్త్రీకి రక్షణ కల్పించే కృషిలో ఏర్పడుతున్న ఆటంకాలు, కాలయాపన, కొందరు న్యాయవాదుల [illegible] వల్ల భారతీయ స్త్రీకి జరిగిన, జరుగుతున్న హానివంటి విషయాలపై క్రిటికల్ అనాలిసిస్ చేస్తుంది ప్రదర్శన. ప్రఖ్యాత సుప్రీం కోర్టు మహిళా న్యాయవాది నందితాహక్సర్ ప్రచురించిన 'డెమిస్టిఫికేషన్ ఆఫ్ లా ఫర్ ఉమన్' అనే కార్టూన్ల పుస్తకం ఈ ఎగ్జిబిషన్‌కు ఆధారం. తన దగ్గరకు వచ్చే స్త్రీ క్లయింట్సు న్యాయరక్షణ పొందడంలో అనుభవించిన కష్టాలు, భరించిన అవమానాలు, పొందిన వేదన శ్రీమతి హక్సర్‌ను ఈ పుస్తక ప్రచురణకు పురికొల్పాయట. ఆ పుస్తకంలోని కార్టూన్లు, కామెంటరీలను యదాతథంగా రంగుల [illegible] ప్రదర్శించింది మహిళా ప్రగతి వేదిక. దాదాపు 60 చిత్రాలు ప్రదర్శనకు పెట్టారు.

భారతీయ కుటుంబ వ్యవస్థ, మతసిద్ధాంతాలు, విశ్వాసాలు స్త్రీజాతిని [illegible] లోపిడీచేస్తున్నదీ చెప్పడంతో ప్రారంభమై, హక్కుల సాధనకు స్త్రీలు చట్టపరంగా చేసిన, చేస్తున్న పోరాటాలు వివరించి, న్యాయస్థానాలు [illegible] ఆటంకాలను వ్యక్తపరచి, మధుర, మంజుశ్రీ వంటి సంచలనాత్మక కేసులను విశ్లేషించి, స్త్రీలందరూ సమైక్యం కానిదే స్త్రీజాతికి విముక్తి లేదనే సందేశంతో ముగుస్తుంది ప్రదర్శన.

అయితే ఇంగ్లీషులో ప్రచురించిన పుస్తకానికి తెలుగు నకలీకారణంతో ప్రదర్శనలో ఆకర్షణ, సమగ్రత లోపించాయి. అసలే క్లిష్టమైన అంశం, పైపెచ్చు [illegible] వారి [illegible] అయోమయం సృష్టించేంత సంక్లిష్టంగా, [illegible] వున్నాయి సగంచిత్రాలు. నిజానికి అపుస్తకాన్ని ఈ ప్రదర్శనగా మార్చడంకంటే, తెలుగులో [illegible] విస్తృత ప్రచారం తెచ్చేవుంటే నిరాశ [illegible] కాగా మెరవేరేది; పంటింట్లోకి ఈమ సందేశం తీసుకపోయే [illegible].

[illegible]

[illegible] 10 వ పేజీలో

28 తేది మద్రాసులో దంపతులైన నిప్పో ఓబులరెడ్డి తనయ విజయలక్ష్మి, ఈతముక్కల ఆశోక్ బి. ఇ. ఎం. బి. ఎ.

పెండ్లిండ్లు

ఓబులరెడ్డి కుమార్తె

స్వయం ప్రతిభతో, స్వయంకృషితో ఒక పారిశ్రామిక సామ్రాజ్యాన్ని నెలకొల్పి, నెల్లూరుకు [illegible] 'నిప్పో' ను ప్రసాదించి, [illegible], [illegible] ఆ సామ్రాజ్యానికి [illegible] ద్వారకానాథరెడ్డి - [illegible] కుమారరెడ్డిగారలను [illegible] చేసి, తాను దానధర్మాలతో ఆధ్యాత్మిక, కళాపోషక రంగాలలో [illegible] దాదాపు విశ్రాంతి జీవితాన్ని గడుపుతున్న శ్రీ పి. ఓబులరెడ్డి కుమార్తె విజయలక్ష్మి-

[illegible] మద్రాసు కాపురంపెట్టి, కాంట్రాక్టు వృత్తి చేపట్టి సుమధ తోబాటు [illegible] శ్రీ [illegible] రాఘవరెడ్డి కుమారుడు, [illegible] పట్టభద్రుడేగాక ఎం. బి. ఎ. పట్టాకూడా పొందిన అశోక్.

వరిణయం 28 తేది ఉదయం మద్రాసు [illegible] రాజకీయ, పారిశ్రా[illegible], వ్యాపార [illegible] పరిముఖుల మధ్యం వైభవోపేతంగా జరిగింది. మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ [illegible] రాజన్, ఆం. ప్ర. హైకోర్టు జడ్జీలు [illegible] చంద్రారెడ్డి, పి.సి. రెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, [illegible] పరిశ్రమల [illegible] ఎం. ఎ. ఎం. రామస్వామి, [illegible] నాడు [illegible] సెక్రటరీ [illegible] రాజేంద్రన్, గవర్నర్ [illegible] శ్రీ సిద్దు, [illegible] స్టార్‌లు, [illegible] హాజరైనారు. పద్మశ్రీ [illegible] నాదస్వర [illegible] ప్రత్యేకంగానే వుండింది.

[illegible] నటరాజన్‌గారు [illegible] పెళ్లి [illegible] చూడలేదని [illegible] ఓబులరెడ్డికి.

ఓబులరెడ్డి కుటుంబంతోబాటు అపోలో [illegible], [illegible] శ్రీ పి.సి. రెడ్డి, [illegible] విష్ణువర్ధన్‌రెడ్డి [illegible] అందర్నీ [illegible].

[illegible] 10 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

పంచాయతీ ఎన్నికలు

పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగానే పూర్తయింది. గూడూరు డివిజన్‌లోని 234 పంచాయతీలకు 10 తేదీ ఎన్నికలు జరిగిపోయాయి. ఒక్క చిట్టమూరు మండలంలోని పెట్లు గ్రామంలో తప్ప మరెక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదు. ఈ గ్రామంలో ఎల్లమిరి గోవిందు (70) అనే హరిజనుడ్ని తెలుగుదేశం వారులు చంపారట. ఇతను జనార్దనరెడ్డి పక్షీయుడు.

డివిజన్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన పోటీలో తెలుగుదేశం కాంగ్రెస్‌లు చెరి సగం సంపాదించుకున్నాయి. నాయుడు పేటలో శ్రీ మునిరత్నం ఊహించిన దాని కంటే మంచి మెజారిటీతో గెల్చారు. విశ్రాంతంగా ఎన్నుకోవలసిన ఆయనకు పోటీపెట్టి శివయ్యసేన వెల్లివడింది. కోట గ్రామంలో శివయ్య, చంద్రయ్యల తమ్ముడు శ్రీ పల్లపరెడ్డి సుబ్బారెడ్డి గెల్చారు. వాకాడులో శ్రీ ఎన్. జనార్దన రెడ్డి అభ్యర్థి శ్రీ పిచ్చిరెడ్డి తెలుగుదేశాన్ని ఓడించారు. వెంకటగిరిలో వై. ఎస్. ఆర్. పదవు నిలుపుకున్నారు. మండలంలో ఓడినా, పంచాయతీలో గెలుపు తనదే నన్పించారు. సైదాపురం శ్రీ పున్నారెడ్డి సిద్ధయ్య. మనుబోలులో శ్రీ రూపూరు పద్మనాభరెడ్డి విజయం సాధించారు. ఓజిలిలో శ్రీ వల్లూరు సూర్యప్రకాశం గెల్చారు.

నెల్లూరు డివిజన్‌లో రేపు (12 తేది) కావలి డివిజన్‌లో 14 తేది పోలింగు జరుగుతుంది. శ్రీ మేనకూరు బాలకృష్ణా రెడ్డి (బుచ్చి), శ్రీ పెళ్ళకూరు ప్రభాకర రెడ్డి (రామన్నపాలెం) వంటి ప్రముఖుల భాగ్యాలు ఈ పోలింగుతో ముడిపడి ఉన్నాయి.

ఎన్నికలకు పోలీసులు చాలా విస్తృతంగా ఏర్పాట్లే చేస్తున్నారు. విమర్శలకు తావులేకుండా జాగ్రత్తపడుతున్నారు. అయినప్పటికీ పలుగ్రామాలలో ఉద్రిక్తతలు పెరిగినా, పరిస్థితి చేయిదాటిపోలేదు. ఈ విషయాలలో ఎన్నికల ప్రశాంత నిర్వహణకు చర్యలు తీసుకున్న ఎస్. పి. శ్రీ పూర్ణచంద్రరావును అభినందించాలి.

బాలచెన్నయ్య నిర్దోషి

లంచామాయా అభిప్రాయం ప్రకారం ఎన్టీఆర్ కుటిల పరితంవల్లనో, లేక చంద్రబాబునాయుడు రాజకీయ సర్కస్ ప్రభావం వల్లనో అన్యాయంగా పదవి పోగొట్టుకున్న మాజీ జిల్లాపరిషత్ ఛైర్మన్ డాక్టర్ సి. హెచ్. బాలచెన్నయ్య అవినీతిపరుడు కాదని లోకాయుక్త శ్రీ అవుల సాంబశివరావు తీర్పు చెప్పారు. రెండేళ్ళ సుదీర్ఘ విరామం తర్వాత ఇటీవలే ఆయన ఈ కేసు విచారించి, బాలచెన్నయ్యపై వచ్చిన ఆరోపణలన్నీ నిరాధారాలని, ఆయన నిర్దోషి అని తీర్పు చెప్పారు.

బాలచెన్నయ్యపై 'రహస్యం'గా ఏసిబి విచారణ జరిపించి, ఆయన అవినీతిపరుడని చెల్చి పదవినుంచి తొలగించినట్లు అప్పుడు ఎన్టీఆర్ ప్రచారం చేసుకున్నారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లకు తన ఏజెంట్లద్వారా లంచాలు దండారని: 110 మంది స్పెషల్ టీచర్ల పోస్టింగుకు లంచాల వసూలు కోసం అలస్యం చేశాడని; జి. ప. స్టీలు, సిమెంటుతో స్వంత నర్సింగ్ హోం కట్టుకున్నాడని; ఫర్నిచర్ కొనుగోలులో లంచం తిన్నాడని ఏసిబి ఆయనపై కేసు పెట్టింది.

అయితే లోకాయుక్త ఈ ఆరోపణలకు సాక్ష్యాలు చూపమన్నప్పుడు ఏసిబి అధికారులు తెల్ల ముఖం పెట్టారట. ఒక్క ఆరోపణ రుజువు చేయడానికికూడా వారి దగ్గర ఏ రికార్డు, సాక్ష్యం లేవట. అందువల్ల శ్రీ సాంబశివరావు ఈ కేసును కొట్టివేస్తూ బాలచెన్నయ్యను నిర్దోషిగా ప్రకటించారు.

హరిజనుడనే అలుసుతో, హరిజనులు పదవిలో కూర్చుంటే చూసి సహించలేని అసహనంతో ఎన్టీఆర్ చేసిన దుష్టపన్నాగం ఫలితంగా పరాభవితుడైన బాలచెన్నయ్య ఈ తీర్పుతో పునీతుడైనాడు. కోర్టు నువ్వు లంచగొండివని పచ్చిగా చెప్పినా అడ్డదారులు వెతికి పదవిచూడ పట్టుకుని వేలాడుతున్న ఎన్టీఆర్, వట్టి పుణ్యానికి ఒక యువ రాజకీయవాది భవిష్యత్తును కాలరాచినందుకు ప్రజలకు ఏమి సమాధానం చెప్తారు?

వేమన జయంతిసభలో "వేమన జీవితము సాహిత్యము సమగ్ర పరిశీలనము" గ్రంథం తొలిప్రతిని స్వీకరిస్తున్న జె. వి. రెడ్డి, ఆవిష్కర్త పి. వి. రమణారెడ్డి, సభాధ్యక్షుడు పర్వాలి మల్లికార్జునరావు, కృతికర్త డాక్టర్ సుజాని, చిటోలు చిన్మయబ్రహ్మశివ.

వైస్ ప్రెసిడెంట్

రాష్ట్ర డైవ్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా మూలాపేట మునిసిపల్ కౌన్సిలర్, శ్రీ రవి టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ వగైరా విద్యాసంస్థల అధిపతి, శ్రీ రాట్ల నరసింహారావు ఎన్నికైనారు. ఇటీవలే రాజమండ్రిలో జరిగిందీ ఎన్నిక. ఆయన పదవిలోకి రావడం ఇది రెండవసారి.

మృదుభాషణ, స్నేహపూర్వక ప్రవర్తనలతో; స్వయంశక్తితో ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్న యువకుడు శ్రీ నరసింహారావు. ఆయనకు మా అభినందనలు.

—కారవ 7 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

విశ్వోదయ విద్యార్థుల గోడు

[illegible] 10 వ తరగతి [illegible] విద్యార్థులు 50 లు [illegible] విద్యార్థులకు [illegible] స్కూలుకు ప్రభుత్వ గుర్తింపు లేదు [illegible] ఆ విద్యార్థులు [illegible] గోడుగోడుమంటున్నారు.

విశ్వోదయ స్కూలు ప్రారంభించి [illegible] 10 తరగతి పరీక్షలు [illegible] ఇప్పుడు [illegible] తెలుసుకున్నారా అధికారులు, [illegible] విద్యార్థులు చెప్పడం, [illegible] డైరెక్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వు ప్రకారం స్కూలు కు గుర్తింపు వున్నదట. గుర్తింపు వుంటేనీ, వుండకపోనీ, ఈ దశలో విద్యార్థులనుంచి అదనపు ఫీజు [illegible] లేనిపోని చిక్కులు [illegible] అన్యాయం [illegible] తన్మధికారులతో మాట్లాడి [illegible]

మహిళలకు పరిశ్రమలు

స్వంతంగా పరిశ్రమ పెట్టదల్చుకున్న మహిళలకు శిక్షణ, బ్యాంకు అప్పులు [illegible] ఇండస్ట్రియల్ అండ్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్ నెల్లూరులో [illegible] నిర్వహించనున్నది. [illegible] మహిళలకు [illegible] 14 తేదీ లోగా పరిశ్రమల కేంద్రంలో దరఖాస్తు లివ్వాలి.

హౌసింగ్ బోర్డు ఇళ్లు

1988 లో దరఖాస్తులు తీసుకున్న హౌసింగ్‌బోర్డువారి కల్లూరుపల్లి కాలనీకి అనిగతి లేకుండావున్నదని; ఇంటిధర, అడ్వాన్సు చెల్లింపు వగైరా అనేక సమస్యలు తల్పించవలసివుందని, త్వరలో ఒక సమావేశంకూడా ఏర్పాటు చేయదలుస్తున్నాము, దరఖాస్తుదారులు తనను కలసుకోవచ్చునని శ్రీ వై.వి. కృష్ణయ్య (వ్రాకాక్ ఇంగ్లీషు మీడియం స్కూలు, ఖారకాను, నెల్లూరు) కోరుతున్నారు.

హౌసింగ్‌బోర్డు వ్యవహారం [illegible] [illegible] ఒక [illegible] అన్యాయమైపోలాడ.

మరణాలు

మద్రాసు రాష్ట్ర [illegible] (1987), [illegible] కోటపోలూరులో [illegible] నెల్లూరు [illegible] స్వాతంత్ర్య సమర [illegible]

లలో ముఖ్యుడు, సూళ్ళూరుపేట తాలూకా కోటపోలూరు వాసి శ్రీ బద్దెపూడి వెంకట నారాయణరెడ్డి సతీమణి శ్రీమతి సరస్వతమ్మ (70) 7 వతేది వేకువఝామున కన్నుమూసింది. ఆమె చాలా కాలంనుంచి అస్వస్థతతో మంచంపట్టివుండినారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

o o o

రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది శిష్యులు కల్గిన ప్రసిద్ధ మంత్రశాస్త్రవేత్త బ్రహ్మశ్రీ కలువకోలను వేంకటేశ్వరశాస్త్రి (96) 5 తేది రాత్రి ప్రకాశంజిల్లా కుడువేడు గ్రామంలో కన్నుమూశారు. ఆయన దాదాపు 60 సంవత్సరాలు మంత్రశాస్త్రయుక్తంగా దేవి నవరాత్రి ఉత్సవాలు నిరాఘాటంగా నిర్వహించారట. ఇన్ని సంవత్సరాలు ఏడని నిర్వహించినవారు చాలా అరుదట. పైగా ఆయన జ్యోతిశ్శాస్త్రంలో నిష్ణాతుడు, పంచాంగ కర్త.

వి ఆర్ కాలేజి రిటైర్డ్ తెలుగు లెక్చరరు, టౌన్‌లో ఏ సాహిత్య సభ జరిగినా నిశ్శబ్దంగా, తెరవెనుక వాటి కార్యభారం మోసే సాహితీ పిపాసి శ్రీ గోసుకొండ వెంకటసుబ్బయ్య, శాస్త్రిగారికి మేనల్లుడు, శిష్యులలో ఒకరు.

వెంకటేశ్వరశాస్త్రి గారికి నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. ఆయన అల్లుడు శ్రీ కొత్తా ఆంజనేయశర్మ మునిసిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్నారు.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	18.7 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	4.6 అ.
నెల్లూరు చెరువు	17.0 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి (పాతవి)	2800.00
,, (క్రొత్తవి)	1600.00
సన్నాలు	1920.00
ఐ. ఆర్. 20	1600.00

(మొదటిపేజీ తరువాయి)

వ్వటికీ, తనతో ఎవరూ [illegible] నప్పుడు తనకుమాత్రం ఏమి పట్టింది అనే నిస్పృహ ఆయనది.

వెంగళరావుకు సన్నిహితుడైన మాను మంతరావు లతితరులు పిసిసికి జనార్దన రెడ్డి అభ్యర్థిత్వాన్ని గట్టిగా బలపరుస్తున్నారు. అయిపోయిందనుకున్న జనార్దన రెడ్డి నియామకం హఠాత్తుగా వెనక్కు పోవడానికి కారణమేమిటో రాజధాని రాజకీయ పరిశీలకులకు అర్థం కావడంలేదు. జనార్దన రెడ్డికూడా వారం రోజులనుంచి హైదరాబాదులోలేరు. పంచాయితీ ఎన్నికల పర్యవేక్షణకు నెల్లూరు జిల్లాలో మకాం పెట్టివున్నారు. పిసిసి అధ్యక్షపదవికోసం ఆయన వైపునుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగడంలేదు. కాని, ఆయనకు వ్యతిరేకంగా మాత్రం ఉధృతమైన ప్రచారం జరుగుతుంది. పలువురు రాష్ట్ర కాంగ్రెసు వాదులు జనార్దనరెడ్డికి అవకాశం లభిస్తుందన్న వార్త వినగానే ఆఘమేఘాలమీద ఢిల్లీ విమానమెక్కారు. హస్తినాపురంలోని ఆంధ్ర కేంద్రమంత్రుల ఇళ్ళలో [illegible] ధర్నాలు, ఘెరావ్‌లు చేసినంత పనిచేశారట. జనార్దనరెడ్డి ఎట్టి పరిస్థితులలో పిసిసి పీఠ మెక్కడానికి వీలులేదనే పంతంతో ఇప్పటికి ఎంతోమంది ఢిల్లీలోనే మకాం పెట్టివున్నారు.

గోవర్ధనరెడ్డివంటి తెలంగాణా నాయకులు పిసిసి నాయకత్వంపై తమ అభిప్రాయాలు చెప్పబోతే, రాజీవ్‌గాంధీ వారిని దులపరించినట్లు మాట్లాడారట. "ఇప్పటి ప్పుడే ఆంధ్రలో కాంగ్రెస్ తిరిగి బ్రతుకుతుంది, మీరు అప్పుడే పుండు పెట్టడం మొదలుపెట్టారా?" అని ప్రశ్నించారట. ఆయన ధోరణి చూసి, ఢిల్లీకి పోయిన వారెవరూ ఈ విషయం నేరుగా మాట్లాడడానికి జంకుతున్నారు.

అసలు నిర్ణయం జరిగిపోయిందనుకున్న పిసిసి నియామకం ఎందుకు వాయిదా పడింది? బీహార్‌వంటి రాష్ట్రాలకు పేర్లు ప్రకటించి ఆంధ్రప్రదేశ్‌ను మాత్రం ఎందుకు మినహాయించారు? రంగారెడ్డి జిల్లాపరిషత్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రకటిస్తారని కొందరు చెప్పారు. వాటిలోపరాభవంఎదురై కూడావారంగడచిపోయింది. ఇప్పుడే ఆటంకం దీన్ని నిలువుతున్నదో హైదరాబాదులో వున్నవారికి అర్థం కావడంలేదు. రాజ్యసభ విషయంలో కూడా ఢిల్లీ పెద్దలు తమ నిర్ణయమింకా ప్రకటించలేదు.

ప్రకటన

నెల్లూరు జిల్లా, గూడూరు టౌను, నరశింగరావు పేటలో [illegible] మిద్దెయిల్లు, దానికి సంబంధించిన ఖాళీ జాగాలో లేట్ కొమ్మన రాఘవయ్యగారి భార్య అయిన 1) కొమ్మన సౌభాగ్యమ్మ, ఆమె కుమారులు (2) కొమ్మన వెంకట నరసింహరావు (3) కొమ్మన రామమూర్తి, (4) కొమ్మన లక్ష్మణమూర్తి [illegible] జాయింటుగా సమాన హక్కు కలిగి వున్నాము. కనుక మాలో నరరు వెంకట నరసింహరావు [illegible] ఏలాటి పరాధీనములు చేయుటకు హక్కు లేదు. అట్లు ఎవరైనా చేసిన మిగలావారిని [illegible] -పెద్దలు.

నరశింగరావుపేటలో వుండు మూడు 12 అంకణముల మిద్దెయిల్లున్ను, అందుకు సంబంధించిన ఖాళీజాగాకున్ను హద్దులు:- (తూ) బి. సులోచన ప్రహరీగోడ. (ద) సందువీధి, మా గోడ (ప) జాయింటుగోడ (ఉ) రాజవీధి.

	కె. సౌభాగ్యమ్మ
గూడూరు	కె. రామమూర్తి
4-3-88	కె. లక్ష్మణమూర్తి

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికితెలియజేయడమేమనగా. మా కక్షిదారులైన 1) దేగా లక్ష్మీప్రసూన, 2) దేగా వాణి, 3) దేగా సురేష్ (మూడవవారు మైనరు అందున గార్డియన్ తల్లి దేగా రంగమ్మ) గారలు ఇచ్చిన సంజాయిషీమేరకు నెల్లూరు బిట్-1 లో చేరిన సర్వేనెం 1576/307, 1576/308, 1576/309, 1576/310 1841/బి. సి. లలో గల య 0. 58.2/3 సెంట్లు మాగాణిభూమి, మరియు నెల్లూరు మున్సిపాలిటీ నాయుడు బ్రాహ్మణవీధి డోర్ నెం. [illegible] గల 6½ అం. మిద్దె, 2 అం. పెంకు, 2 అం. స్థలంలకు మా కక్షిదార్లు పూర్తి హక్కుదారులై వున్నారు. సదరు ఆస్తితో మా కక్షిదార్లయొక్క తండ్రి శ్రీ దేగా ఆంజనేయులుగారికి ఎలాంటి హక్కు లేదు. పైన తెలిపిన ఆస్తిని శ్రీ ఆంజనేయులు గారివద్ద ఎవరైనను కౌలు గా [illegible] ఉంచుకొన్ననూ, అనుమానములు [illegible] కొన్ననూ, పరాధీనము చేయించుకొన్ననూ చెల్లవు. మరియు మా కక్షిదార్లను బద్ధ గించవు. అట్లు [illegible] మా కక్షిదారులు [illegible] అన్ని [illegible] తెలుపడమైనది.

-బి. సి. యస్. [illegible]
-కె. [illegible]రెడ్డి.
[illegible]

• ఉత్తరక్రియలు •

నా భార్య
సరస్వతమ్మ
6-3-88 తేది ఆదివారం స్వర్గస్తురాలైనది.
ఆమె కర్మక్రతువులు
15-3-88 తేది మంగళవారం శిలాప్రతిష్ఠ
16-3-88 తేది బుధవారం బ్రాహ్మణబియ్యాలు
కోటపోలూరులో మా స్వగృహమున జరుగును.
కావున బంధుమిత్రులు తెలియగోరుచున్నాము.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి

కుమారులు	కుమార్తెలు	అల్లుళ్ళు
జయరామరెడ్డి	టి. [illegible]మ్మ	నారాయణరెడ్డి
శ్రీహరిరెడ్డి	వై. పద్మావతమ్మ	రామచంద్రారెడ్డి
	యం. హైమావతమ్మ	

కావలి డి॥ము॥ కోర్టులో

O S. 39\86 I. A, 1258/87
State Bank of Hyderabad.
Kavali by its Manager
-వాది/పిటీషనరు

కాకుమాని కోటమ్మ వగైరాలు
ప్రతివాదులు/రెస్పాండెంట్లు

కాకుమాని కోటయ్య S/o శేషయ్య [illegible], ప్రకాశం జిల్లా

ఈ పంపడిన వాది పైన [illegible] పిటీషను దాఖలు చేసియున్నరు. మీకు నోటీసు నిమిత్తము వాయిదా 18-4-88 తేదీ [illegible] పగలు పై కోర్టులో 10 గంటలకు [illegible] ఏకపక్షముగా తీర్మానించ[illegible].

-[illegible] శ్రీనివా[illegible]
[illegible]

శివారెడ్డి పద్యాలు

జలగం

[illegible]

[illegible]

సర్పలైట్లు

సర్పలైట్లనెవరి నానాటపెరిగింది
[illegible]
[illegible]
[illegible]

సినిమా అమ్మాయి

[illegible]

డాక్టరు చింతా మోహన్

[illegible]
[illegible] తెలుగువలెంలో
[illegible]
చింతమోహన్ [illegible]

సప్తగిరి, కల్పగిరి

[illegible]

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువాయి)

జరుపుతుంది. స్థలం మామూలే: టౌనుహాలు రీడింగ్‌రూం, అదేరోజు స్వర్గీయ ఆర్.ఎల్. రెడ్డి పంచమ వర్ధంతికూడా జరుగుతుంది.

జాతీయ విజ్ఞానశాస్త్రి దినోత్సవం

సర్ సి. వి. రామన్ సంస్మరణ సూచకంగా నెల్లూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంవారు ఇటీవల జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం నిర్వహించారు. పరిశోధనం ప్రగతిని రైతులకు వివరించి, రైతులలో శాస్త్రీయ విజ్ఞాన దృక్పథం పెంపొందించడానికి, పంటలలో కొత్త పద్ధతులాచరించి, అధిక దిగుబడి పొందే విధానాలు రైతులకు బోధించడానికి ఈ సమావేశం ఉద్దేశించబడింది. సమావేశాన్ని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. జె. ఆదినారాయణ అధ్యక్షించారు. పరిశోధనా కేంద్రం అధిపతి శ్రీ [illegible]. వెంకటేశ్వరరెడ్డి కొత్త కొత్త రకాల వంగడాలు, అధిక దిగుబడి రకాలను గురించి వివరించారు. పరిశోధనా శాస్త్రజ్ఞులు డాక్టర్ సి. రమణారెడ్డి, డాక్టర్ ఎస్. శ్రీనివాసులు, డాక్టర్ వెంకటరెడ్డికూడా ప్రసంగించారు.

డి. ఇ. వో కు కృతజ్ఞతలు

ఎయిడెడ్ టీచర్లకు ఇకనుంచి ప్రతినెల [illegible] తేదీల్లోనే జీతాలివ్వ ఏర్పాటు చేసినందుకు డి. ఇ. వో శ్రీ ఎం. వి. వర్మకు నెల్లూరు ఎయిడెడ్ టీచర్స్ అసోసియేషన సంయుక్త కార్యదర్శి శ్రీ [illegible]. ఎం. డి. [illegible] కృతజ్ఞతలు తెలియజేశారు.

జయేంద్ర సరస్వతికి ఘన సత్కారం

[illegible] శ్రీ జయేంద్ర సరస్వతిస్వామి, [illegible] నెల్లూరు [illegible] ఘనంగా [illegible]

[illegible]

[illegible] గంధ సంస్కారవాదిభావాలను [illegible] బోసి, తమ [illegible] ధోరణిలో దీక్షోపన్యాస మిచ్చారు. ★

గూండాగిరి

(2 వ పేజీ తరువాయి)

ఇలోకూడా రాజకీయపార్టీల పద్ధతు వుంది, గూండాగిరి చేయగల్గినవారంతా గుడిసెలు వేయడం, ఆటోరిబోమంటూ వచ్చిన స్థలం యజమాని గోల్లాడగొడ్డి 10 వేలు 15 వేలు గుంజడం మామూలైపోయింది. అశక్తులైనటీచర్లు, ప్రజాజీవులకు ప్రభుత్వమిచ్చిన పట్టాలన్నింటిలో ఇదే భాగోతం. అక్రమించినవాడికి డబ్బివ్వలేక, ఖాళీ చేయించుకోలేక స్థలాలు వదిలేసి వెళ్లినవారు అసంఖ్యాకులు. మాట్లాడితే చన్నడాని [illegible]. రాజకీయ పార్టీ అండ, కోర్టులో పదవి గల్గిన ఒక న్యాయవాది ఈ గూండా లావాదేవీలలో లక్షలు సంపాదించాడని చెప్తారు.

ఈ పరువు స్థలమేకాదు - [illegible] నగర్, [illegible]నగర్, గాయత్రి నగర్, [illegible], [illegible], [illegible] ప్రాంతాలలో కొన్నివేల స్థలాలు దురాక్రమణకు గురైవున్నాయి. కలెక్టర్‌గారు, రాజకీయ వత్తిడులు, బెదిరింపులకు లొంగకుండా [illegible]లోవున్న అక్రమణదారులలో [illegible] ఖాళీ చేయించగల్గితే బాగుంటుంది.

[illegible]

ఫిషరీస్ మార్కెండి

(4 వ పేజీ తరువాయి)

[illegible]

పంచాంగం

ఉగాది

18.3.88 తేది శుక్రవారం [illegible] విభవ సంవత్సర ప్రారంభం.

సూర్యగ్రహణం

18.3.88 తేది శుక్రవారం ఉదయం 5.30 గం. మొదలు 7.06 గం. వరకు సూర్యగ్రహణం. [illegible] పండుగస్నానములు చేయవలెను.

మార్చి తిథులు

12 శని నవమి రా 9.33 గం. వ.
13 ఆది దశమి రా 7.38 గం. వ.
14 సోమ ఏకాదశి సా 5.30 గం. వ.
15 మంగళ ద్వాదశి సా 3.35 గం. వ.
16 బుధ త్రయోదశి ఉ 10.50 గం. వ.
17 గురు చతుర్దశి ఉ 9.45 గం. వ.
18 శుక్ర అమావాస్య ఉ 7.23 గం. వ.
తరువాత విభవ సంవత్సర చైత్రమాస శుక్ల పాడ్యమి.

—[illegible] శ్రీనివాసులు
ఎం. ఏ., బి. ఇడి.

విశ్వనాథ్ విజయ రహస్యం

విశ్వనాథ్ దర్శకత్వం వహించే చిత్రాలలో సంగీతసాహిత్యాలు, నృత్యాలు పెద్ద పీటవేసుకుని కూర్చుని వున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన మనోజ్ఞమైన ప్రతిభావంతుడనికి ఒక్కటే "శంకరాభరణమే" చాలు. ఆయన తాజాచిత్రం "స్వర్ణకమలం" షూటింగ్ ఇటీవల విశాఖపట్టణం ప్రాంతాలలో జరిగింది. వెంకటేశ్, భానుప్రియ నాయకానాయికలు. మన భారతీయ ఒడిస్సీ పద్ధతిలా నృత్యాలను అభ్యసించిన షెరాన్‌లోవెన్ అనే అమెరికా అమ్మాయి ఒక కీలకమైన పాత్రను ధరిస్తోంది. సాహిత్యం: వేటూరి, శ్రీ లక్ష్మి, జానకి, శైలజ, శ్యామల, సాక్షి రంగారావు, కవితారావు, షణ్ముఖ శ్రీనివాస్, సెల్వరాజ్, విజయరావ్, కామేశ్వరరావు, కె. ఎస్. టి. కాయి కూడా వేస్తున్నారు. సంగీతం: ఇళయరాజా, నిర్మాత: సి. హెచ్. వి. అప్పారావు, సమర్పణ: కె. ఎస్. రామారావ్. తనదైన ఒక చిత్రాన్ని మించి పనిచేయని పోవడమే విశ్వనాథ్ విజయరహస్యం. తయారీలోవున్న చిత్రంపైనే తన దృష్టి అంతా కేంద్రీకరించి కృషిచేస్తారు గనుకే ప్రతిచిత్రానికి పరిపూర్ణమైన న్యాయం చేకూర్చగలుగుతున్నారు. ఈనాడు కోటా దర్శకులెందరో ఒకేసారి పదేసిమంది చిత్రాలు ఒప్పుకొని, ఏ చిత్రాన్నీ సరిగా రూపొందించలేకపోవడం మనం చూస్తూనేవున్నాం. వీళ్ళంతా విశ్వనాథ్‌ని ఆదర్శంగా ఎందుకు తీసుకోరు?

హిందీ విలన్‌గా కమలహాసన్

మన హీరోలు హీరోయిజంతో చివ్వాయిట్లులేకపోతే ఒప్పుకోరు. అన్యాయిట్లలో విలనిమరకాల దుస్తులు మార్చాలి, లేకపోతే తమ అభిమానులు ఒప్పుకోరని నానా గొడవా చేస్తారు. ఇందుకు భిన్నంగా కమలహాసన్ "అహల్య" అనే హిందీ చిత్రంలో తొలిసారిగా విలన్‌గా నటించబోతున్నారు. రమేష్‌సిప్పీ రూపొందించే ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, జాకీ ష్రాఫ్ హీరోలు.

జంధ్యాల హిందీ చిత్రం

నటీమణులేకాదు, దర్శకులకుకూడా హిందీ సినిమా రంగంమీద మోజు పెరిగిపోయినట్లుంది. హాస్యచిత్రాల దర్శకుడుగా పేర్గాంచిన జంధ్యాల "అహనా పెళ్ళంట" హిందీ వెర్షన్‌ద్వారా హిందీ రంగంలోకి కాలు పెట్టబోతున్నారు. హిందీలోకూడా రామానాయుడే నిర్మించే ఈ చిత్రంలో అనిల్‌కపూర్, కాదర్‌ఖాన్, అనుపమ్‌ఖేర్ ప్రధాన పాత్రధారులు.

అజాత శత్రువు

చాలాకాలం తర్వాత మహిళా దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల "అజాతశత్రువు" చిత్రానికి దర్శకత్వం వహించబోతుంది. కృష్ణహీరో, ఆయన సరసన రాధ హీరోయిన్.

కోదండరామిరెడ్డి చిత్రాలు కొన్ని

నెల్లూరీయుడు ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా "మరణ మృదంగం" సినిమాస్కోప్ చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. ఈ సినిమాకోసం ఈ మధ్యనే రాజస్థాన్‌లో షూటింగ్ జరిపారు. చిరంజీవి హీరో; రాధ, సుహాసిని నాయికలు. వి. ఎం. సి. ప్రొడక్షన్స్ పతాకంపై వి. దొరస్వామిరాజు నిర్మించే చిత్రం, ఇందులో హీరోగా నాగార్జున నటిస్తాడు. కామాక్షి ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్‌లో నాగార్జునతోనే మరొకచిత్రం, అక్కినేని సొంతసంస్థ అన్నపూర్ణా స్టూడియోస్ పతాకంపై వెంకట్ అక్కినేని నిర్మించే మరొక చిత్రానికికూడా కోదండరామిరెడ్డిదర్శకుడు, కాగా నాగార్జున కథానాయకుడు. చూడబోతే నాగార్జున-కోదండరామిరెడ్డిల కాంబినేషన్ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ కాబోయే

—కొరవ 11 వ పేజీలో

జయసుధ డైరెక్టర్ అవుతుందా?

చాలాకాలంగా జయసుధకు దర్శకురాలవ్వాలన్న కోర్కెవుంది. ఇటీవల ఆమెకు చిత్రాలు తగ్గాయి. పరిశ్రమలోకి ఎందరో నవయువతులు ప్రవేశిస్తున్నారు. తనకు కాస్త వయసుమళ్ళిన పాత్రలే లభిస్తున్నాయి. అందుకే, దర్శకత్వాన్ని చేపట్టాలన్న తహతహ అంతకంతకు ఎక్కువైంది; ఇటీవల సుహాసిని డైరెక్టు చేయబోతోందన్న వార్త తెలియగానే ఆమెకు ముందుగా తనే డైరెక్టర్ అవ్వాలని మరింత తొందరపడుతోంది. తన స్వంతచిత్రాన్నే డైరెక్టు చేస్తుందా, లేక ఇతర నిర్మాతల చిత్రాలను డైరెక్టుచేస్తుందా అన్నవిషయం త్వరలోనే తేలుతుంది.

"చుట్టాలబ్బాయి"లో రాధ, సుహాసిని

జన్నవాడ కామాక్షిపై విఠలాచార్య చిత్రం

నెల్లూరు దగ్గర్లోని జొన్నవాడలో వెలసిన కామాక్షిదేవి మహిమలు ఇతివృత్తంగా జానపద బ్రహ్మ బి. విఠలాచార్య దర్శకత్వంలో ఒకచిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్రంపేరు "శ్రీదేవి కామాక్షి కటాక్షము". పౌరాణిక, జానపద, సాంఘిక అంశాలు మూడుభాగాల ఈ చిత్రంలో కె. ఆర్. విజయ, రామకృష్ణ, మురళీకృష్ణ, ఆరుణ, వినోద్, రాజ్యలక్ష్మి, శ్రీధర్, రమ్యకృష్ణ, సారథి, మాడా, పద్మనాభం, కాంచన, పండరీబాయి ముఖ్యతారాగణం. కథ: విఠలాచార్య; సంభాషణలు: కర్పూరపు ఆంజనేయులు; పాటలు, పద్యాలు; దుత్తలూరి రామారావు; సంగీతం: పార్థసారథి; నిర్మాత: ఎ. ఎన్. వాసు.

కులం, కల్లు మత్తులపై బాలచందర్ రౌద్రతాండవం-రుద్రవీణ

చిత్ర సమీక్ష: గిద్దలూరు గోపాలరావు

ఈనాడు సినిమాకళ పక్తి వ్యాపారంగా మారి హీనస్థితికి దిగజారిపోయింది. ఈ స్వార్థపు వ్యవస్థకు ఎదురీది అరుదుగా కొందరు నిర్మాతలు, దర్శకులు సందేశాత్మక చిత్రాలు నిర్మిస్తున్నారు. "రుద్రవీణ" దర్శకుడు కె. బాలచందర్ చేసిన పని అదే. యువతరంపై అదుపులేని విలువలిడి సాగిస్తున్న సినిమాను లాభసాటికోసం యువకులపై మత్తుమందులావాడిక వేలు కొలుపు పాడాడు. సినిమా దృష్టిని వాస్తవిక సమస్యలవైపు మళ్ళించాడు. మానవాళి శ్రేయస్సుకు కళను ఒక ఆయుధంగా, ప్రబోధంగా, ప్రయోజనంగా వాడుకున్నాడు.

'రుద్రవీణ' చిత్రానికి దర్శకుడు కె. బాలచందర్ కథ కూర్చాడు. ఈనాటి ప్రజాతంత్ర యుగంలో ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలి, కలిసి ఆలోచించాలి, కల్లుత్రాగటం మానాలి, కులమతాలు మరవాలి, దేశానికి వెన్నెముకైన గ్రామాల అభ్యుదయానికి ఉమ్మడి బాటలు వేయాలి, అందరూ ఒకత్రాటిమీద నడవాలి. ఈ ఘనతర బాధ్యతను ముఖ్యంగా యువకులు చేపట్టాలి అన్న సందేశాన్ని అందించాడు బాలచందర్. ఇందుకుగా ఒక సనాతన బ్రాహ్మణ కుటుంబాన్ని ఒక అధునాతన హరిజనకుటుంబాన్ని, వివిధానా ఎదిగని గ్రామాలను, త్రాగుడు సమస్యను ఆధారంచేసుకున్నాడు.

బిళహరి గణపతిశాస్త్రి (జెమినీగణేశన్) గొప్ప వాగ్గేయకారుడు. అతని పెద్ద కుమారుడు మూగవాడు. తన మానసిక భావోద్రేకాలను ధ్వనిరూపంలో వ్యక్తంచేసుకోను భాష లోపించినందున సంగీతవాద్యం సహాయంతో వినిపిస్తుంటాడు. చిన్నకుమారుడు సూర్యం (చిరంజీవి) తండ్రి పేర్పరచిన సంగీత స్వరూపంలో వృద్ధిపొందుతాడు. ఇక కూతురు సంధ్య, కృతిశాస్త్ర విశారద. అలా ఆ సనాతన బ్రాహ్మణ కుటుంబం ఒక సరస్వతీపీఠం. సంగీతసాగరాన్ని మథించి సర్వజీవితాన్ని సంగీతసరస్వతి పాదార్పణంచేయ్యాలన్నది గణపతి శాస్త్రి ధ్యేయం. సంఘహితమే సంగీతమని, విశ్వజనీన రసానందాన్ని మానవహృదయాన్ని పరిపాలించగలిగిందే సంగీతమని సూర్యం వాదన. తన సంగీతకళా సంపదకు సూర్యం వారసుడు కావాలన్నది గణపతిశాస్త్రి వాంఛ. ఎన్నో స్వరాల, ఎన్నో కృతుల స్వరూపమైన సంగీతం ఆధ్యాత్మికచింతనకే అంకితంకాక, తన పరిధిని అతిక్రమించి, బడుగు బ్రతుకుల జీవనాదిని చక్కగా శృతిచేసి, మధురస్వరాలు వినిపించచెయ్యాలన్నది సూర్యం జీవితేచ్ఛ. ఈ భిన్నదృక్పధాల కారణంగా సూర్యం ఇల్లువదిలిపెట్టి తనదారిని తాను పట్టాడు. గ్రామాల పునరుద్ధరణ చేపట్టాడు.

వరాలయ్యది (పి. ఎల్. నారాయణ) హరిజన కుటుంబం. అతను న్యాయవాది. మాటలకు సంగీతస్వరం మేళవింపచేసి ఆ హరాలను ఆహ్వానించడం అతని విధానం. అతని కూతురు లలిత (శోభన)

—కొరవ 11వ పేజీలో

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

...కొన్సాదిస్తున్నారు.

ప్రకాశ కాంగ్రెస్ అధ్యక్షత ఎవరి కాల్ని ... యం లో అది వుం... ... ముఖ్యకేదిమే!!

ఇంత అనాలోచితమా?

నేను ఈ విషయాన్ని తొందరగా ... ప్రస్తావించలేదు. ... కీర్తిశేషులు ... బాలకృష్ణారెడ్డిగారి పట్ల వున్న ప్రగాఢ గౌరవంవల్ల కూడా ప్రస్తావించలేకపోయాను.

జీవితాంతం కాంగ్రెస్ వాదిగా వుండిన బాలకృష్ణారెడ్డిగారి తనయులిద్దరు ... తెలుగుదేశీయులట. ఆ ... జనార్దనరెడ్డి ప్రతస్థలన్నమాట. తండ్రీ తనయులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు రాజకీయాలలో ప్రత్యర్థులు కావడం అసహజమూకాదు, విచిత్రమూకాదు, విడ్డూరమూ కాదు. కాని స్వశక్తితో, స్వతంత్ర ప్రతిభ ... ఎదిగివారితో చేతులు కలిపితే గౌరవ ప్రదంగా వుంటుంది. ... వారి ... పోటీచేసే ... యోగ్యత ... నాకేమీ ... బాలకృష్ణారెడ్డిగారి ... తో ... దిగజారిపోయారంటే నన్ను నేను నమ్మలేకపోతున్నాను; అంత ... అని విస్తుపోతున్నాను. బాధ్యత ... లేకుండా ఇంట్లో కూర్చొనివుంటే మర్యాదగా వుండదూ?

జనార్దనరెడ్డి బాలకృష్ణారెడ్డిగారి కీర్తిని ... వ్యాప్తి చేశారు; ఆయన తమ్ము ... దిగజారి ఆయన కీర్తి ... తెస్తున్నారు, తాము ... పోతున్నారు. తమ అనాలోచితపు ... ఆత్మహత్యాసదృశమైన పొరపాటు నడకను మానవలసిందని, వారి శ్రేయోభిలాషిగా వారికి సలహా ఇస్తున్నాను. ... రింపులతో పనులు సానుకూలం కావు; హృదయాన్ని ... ద్వారా ఏ పనైనా సాధించుకోవచ్చు. ... ఈ సత్యాన్ని తెలుసుకోవాలి.

బిరుదులు చూచి భ్రమపడ్డాను!

మొన్న 8 వ తేది జరిగిన వేమన జయంతి ... ఎంతో ఆశతో పోయాను. కాని అక్కడి ... దక్కలేదు.

వేమన జయంతి ప్రతి సంవత్సరం జరుగుతుంది; కాని దానికి ఈసంవత్సరం ఒక ప్రత్యేకత. గణపవరం, శ్రీ మూర్తి రాజు ... కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. ఎం. సుభాని ఎం. ఏ., పిహెచ్. డి. గారి పరిశోధనా గ్రంథం "వేమన జీవితము. సాహిత్యము సమగ్ర పరిశీలన" ఆవిష్కరణ, పరిశీలనలే ఆ ప్రత్యేకత। న్యాయవాదులు, ... శ్రీ మద్దాలి మల్లికార్జునరావు అధ్యక్షత, శ్రీ పి. పి. రమణారెడ్డిగారి గ్రంథ పరిశీలనోపన్యాసం. ... స్థానికులు, ... వాడు.

రాజమండ్రికి చెందిన డాక్టర్ ... చిన్మయ బ్రహ్మకవి ఎం. ఎ., పిహెచ్.డి. వుపన్యాసం ... ఆకర్షణ. ... లో ... కార్యక్రమ శ్రీ ... అధ్యక్ష ... లో వుపన్యాసకుడుగా ... కవితాచాతుర్య, సువర్ణ గండపెండేర ... అనే బిరుదులు ... బిరుదులు ...; కాని చిన్మయ బ్రహ్మ కవి గారికి మొత్తం తొమ్మిది బిరుదులు, మూడు సువర్ణగండపెండేర సన్మానాలువున్నాయి, కవితావిభూషణ, ఉపన్యాస సుధాకర, కవితాకళానిధి, అభినవపోతన, భక్తకవి శిఖామణి, భాగవత ప్రవచనాచార్య, ఆచార్య శిరోమణి, కవితాచాతుర్య, ... ఇవి బ్రహ్మకవిగారి బిరుద రాజములు. ఇన్ని బిరుదులుకలిగి, అనేక రచనలుచేసి ఉపన్యాస సుధాకరుడుగా పేరుపొందినవ్యక్తి వుపన్యాసం శ్రోతలను మైమరపిస్తుందనుకోవడం సహజం. కాని ఓపిగ్గా ఆయన ప్రసంగంకోసం చివరివరకు కూర్చొని ... రమణారెడ్డిగారు సుభానుగారి పరిశోధనా గ్రంథ పరిశీలనను ఎంత చక్కగాచేశారా అనిపించింది. అట్లనే శ్రీ మద్దాలి మల్లికార్జునరావుగారి అధ్యక్ష ప్రసంగంకూడా. చిన్మయ బ్రహ్మకవిగారు విషయాన్ని వదలి పద్యగద్యాత్మకంగా స్వైరవిహారం చేశారు. ... సారహీనంగావుంది ఆయన ప్రసంగం. ఆయన వుపన్యాసాలు ఎక్కడైనా ఎప్పుడైనా ఇంతేనా, లేక ఆరోజు సభకు ... శ్రోతల ప్రాప్తం అంతేనా అనిపిస్తుంది. చిన్మయ కవిగారి పాండితీ ప్రకర్షను, కవితా ప్రౌఢిమను శంకించే లేక ప్రశ్నించే అర్హత నాకులేదు; కాని ఆయన వుపన్యాసం మాత్రం వుత్తపూకదంపుడు అని చెప్పడం నాలో ఏర్పడిన అభిప్రాయమేకాని ఆయన్ను న్యూనత పరచాలని వ్రాయడంకాదు. ఏమైనా ఆయన బిరుదుల జాబితా నన్ను భ్రమింపజేసింది।

వేమనపై దాదాపు ఏడువందల పేజీల ప్రామాణికమైన పరిశోధనా గ్రంథాన్ని ప్రచురించిన శ్రీ సుభాని ... నన్ను ... ప్రశంస ... అర్హులైనారు. ...

జిల్లా వార్తలు

(3 వ పేజీ తరువాయి)

ప్రయాణ బస్సులు కొత్త బస్టాండునుండి బయలుదేరినా కనీసం ఆర్డనరీ ప్యాసింజర్ బస్సులైనా ఇప్పుడున్న బస్టాండులో ఆగాలని వారికోర్కె.

తెగచర్ల బస్సులు

దాపూరు మండలం తెగచర్లకు వచ్చి పోయే ఆర్టీసి బస్సుల ట్రిప్పులు తగ్గించేశారట; చుట్టు ప్రక్కల గడిమెన పెంట, ఎర్రాయిపల్లె, ఉయ్యాలపల్లె ఇంకా కొన్ని గ్రామాలకు బస్సుసౌకర్యంలేక నానా యాతనగా వుంటుంటున్నారు. పైగా సరైన వైద్యసౌకర్యం కూడా లేదట. బస్సు, ఆస్పత్రి సౌకర్యాలు కావాలంటున్నారు వీరు.

దుండిగం సన్మానం

ఉదగర్తి మండలం దుండిగం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. మాలకొండయ్యకు ఇటీవలే ఘనసన్మానం చేశారు. సందర్భం- ఉద్యోగవిరమణకాదు, బదిలీకాదు; ఈ ఏటకాలం విద్యార్థులు మంచి మార్కులతో పాసౌతున్నందుకు తమ సంతోషాన్ని ఈ సన్మానరూపంలో వ్యక్తంచేశారు గ్రామస్తులు. మండలాధ్యక్షుడు శ్రీ వేముల ఆదిశేషయ్య అధ్యక్షించారు. మండలాభివృద్ధిఅధికారి శ్రీ సయ్యద్ రసూల్ ముఖ్య అతిథి. విద్యావిస్తరణాధికారి శ్రీ టి. పెంచలయ్య, గ్రామసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఏ టీచరుకైనా ఇంతకంటే గొప్పఅవార్డు ఇవేముంటుంది?

రుద్రవీణ

(9 వ పేజీ తరువాయి)

[illegible]

ఇది కథకాదు

(4 వ పేజీ తరువాయి)

[illegible]

సినిమా న్యూస్

(9 వ పేజీ తరువాయి)

[illegible]

సుహాసిని డైరెక్షన్

[illegible]

రాజకీయ వ్యంగ్య చిత్రం "అల్లుడు బాఘోయ్ అల్లుడు"

[illegible]

పెండ్లిండ్లు

(5 వ పేజి కొరకు)

సామంతు కుమారుడు

ఏ గ్రామాలు పత్రిక తెలుగుదేశం అనుబంధాన్ని అనివార్యం చేసినా కష్ట కాలం, వ్యతిరేక కులాల్లో కాంగ్రెస్ అభిమానాన్ని పెంచి పెద్దదయ్యి; మాట పెళ పైనా మాట మనసుగం మనిషి; చిన్న వయసు పెద్దదయినా చలించని వ్యక్తి; జిల్లా సమితి ప్రెసిడెంటుగా తన పలుకుబడితో ఆవాసం కొల్లగొట్ట గ్రామాలకు, సారిపడిన గిరిజనాది పేద ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కార్యదక్షుడు శ్రీ సామంతు సుబ్బారెడ్డి ఏకైక పుత్రుడు జగదీష్ రెడ్డికి; దంపూరు శ్రీ యరమాల కృష్ణారెడ్డి కుమార్తె మంజులకు 28వ తేది ఉదయం నెల్లూరు టి. టి. డి. కళ్యాణ మండపంలో వివాహం జరిగింది.

హైదరాబాదు వివాహం

ఎల్ల ప్రర్థలు కోరుకునే ఆవేశంతో వ్రస్థలంతో పొగిపోకు పరైప్రస్వరంతో కూడకొంటరాశాలు ప్రతిధ్వనింపట్లు వ్యవస్థీకరించే నిరాడంబర నిజాయితీపరుడైన, అభ్యుదయభావాలు కలిగిన కాంగ్రెస్ వాది, కార్మిక శ్రేయోభిలాషి, ప్రింటింగ్ రంగంలో ఆంధ్ర రాజధానిలో అగ్రగామి అనిపించుకున్న శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి తనయ, సౌందర్యరాశి రంజిత; హైదరాబాదు, శ్రీ టి. ఉపేంద్రరెడ్డి కుమారుడు రాహుల్ కళ్యాణ మహోత్సవం 28 తేది హైదరాబాదులోని పింగళి వెంకటరామిరెడ్డి హాలులో ఘనంగా జరిగింది.

'ఉదయం' రామకృష్ణ

నెల్లూరు 'ఉదయం' ప్రధాన విలేఖరి, పల్లిపాడు గ్రామానికి, సోమ్యుడు ఆర్. కె. భువనగిరి అనే భువనగిరి రామకృష్ణ ఎం. ఎ. ఫిబ్రవరి 20 తేదీ ఒక ఇంటివాడయ్యాడు; అంటే హౌస్ అరెస్టు అంటారే అటువంటి బందిఖానాలో కొచ్చి ప్రవేశించాడన్నమాట। వధువు మార్కాపురంకు చెందిన కరుణ శ్రీ.

కృష్ణ-కరుణల దాంపత్యం ఆదర్శంగా కలకాలం విలసిల్లాలి!

డాక్టరు కుమారుడు

సదాచార సంపన్నుడు, దయార్ద్ర హృదయుడు, గాయత్రీ మంత్రంతో మేల్కొని వేళపాళ పాటించకుండా అవిశ్రాంతంగా వైద్యసేవ చేసిన నెల్లూరు పాత తరం వారిలో మిగిలివున్న ఏకైక డాక్టరు కొండూరు రామకృష్ణమూర్తి కుమారుడు, 'రణనాదు' న్యాయవాదిగా వున్న వెంకటరమణ; మద్రాసు - శ్రీ భువనపల్లి ఆదిశేషయ్య కుమార్తె అనూరాధ వివాహం ఫిబ్రవరి 7 తేది గూడూరు టి. టి. డి. లో జరిగింది.

దేవిరెడ్డి వివాహం

నార్త్‌మోపూరువాసి, బుచ్చి ఎ మె ల మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి శేషారెడ్డి కుమారుడు మహేష్ ఎం. ఏ., బి. ఎల్.; ముంగమూరు శ్రీ నాయుడు సుబ్బరామిరెడ్డి కుమార్తె సుచిత్ర పరిణయం ఫిబ్రవరి 7 తేది నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

డాక్టర్ల పెండ్లి

నెల్లూరు మహాత్మాగాంధీనగర్ వాసి శ్రీ మారం రాధాకృష్ణయ్య కుమారుడు డాక్టర్ సుధాకరు ఎం. బి., బి. ఎస్., జనరపుగు పల్లెపాడు శ్రీ ఇంకోడి వరదయ్య కుమార్తె డాక్టర్ విజయలక్ష్మి డి. హెచ్. ఎం. ఎస్., ఎం.ఎ.,బి.ఎస్. వరిణయం మార్చి 2 తేది జనరపుగులో వధువు ఇంట జరిగింది.

ముత్తుకూరు మ్యారేజి

ముత్తుకూరు.-శ్రీ కాకుటూరు రాఘవరెడ్డి మనుమడు, హోటల్ 'అనురాగ్' యజమాని స్వర్గీయ కాకుటూరు భాస్కరరెడ్డి కుమారుడు, సౌమ్యుడు శ్రీ అంజిరెడ్డి రాపూరు తొర్తిరు సూర్యప్రతాపరెడ్డి; మద్రాసు, శ్రీ సి. జయరామరెడ్డి పుత్రిక అనిత లక్ష్మి వివాహం గత 28 తేది నెల్లూరు టి.టి.డి. లో జరిగింది.

గూడూరు వివాహం

కడపవాసి. కడప, తిరుపతి ఆర్. ఇ. ఓ., B. I. E గా వున్న శ్రీ ఎం. వి. రమణయ్య కుమారుడు వసంతకుమార్ బి.ఎ., బి. ఇడి., గ్రిద్దలూరు శ్రీ రాయసం యుగంధర్ కుమార్తె సుమలత వివాహం గత 27 తేది గూడూరు డి. ఎల్. ఆర్. కమ్యూనిటీ హాలులో జరిగింది.

కడప పెండ్లి

నెల్లూరు నవాబుపేటవాసి శ్రీ దాసరి లక్ష్మీనారాయణ పుత్రిక, అంటే మన దాసరి వరదయ్య మనుమరాలు సరోజ; కడప. శ్రీ పేరూరు నరసింహులు పుత్రుడు, గుంతకల్ - రమణ మూవీస్ అధిపతి చంద్రమౌళి ఎం. ఎస్‌సి. పరిణయం గత 26 తేది కడప టి. టి. డి. లో జరిగింది.

ఇద్దరూ బి. కాం. లు

నెల్లూరు శ్రీ వెంకటేశ్వర బరఖా ట్రేడర్స్ యజమాని శ్రీ శ్రీరాం సుబ్బరాయుడు కుమార్తె సుధాలక్ష్మి బి. కాం., విజయవాడ, శ్రీ వి. వి. రత్నం కుమారుడు వెంకటకృష్ణ బి. కాం. వివాహం గత 19 తేది రంగనాయకులపేట మాగుంట రాఘవరెడ్డి కళ్యాణ మండపంలో జరిగింది.

కోవూరు కళ్యాణం

ధనలకోటపేట - అసిస్టెంటు పోలీస్ ఇన్స్పెక్టర్ ఆఫీసరు శ్రీ టి. వి. శేషయ్య కుమార్తె రమేష్‌కుమారి బి. కాం.; వేపరం హరు, శ్రీ ఎస్. వి. రమణయ్య కుమారుడు, టౌంబయు బి. ఎ. ఆర్. సి. లో సైంటిఫిక్ అసిస్టెంటుగా పనిచేస్తున్న శ్రీకాంతరావు ఎల్. సి. ఇ. వివాహం గత 19 తేది కోవూరు సుందర మహల్‌లో జరిగింది.

తిరుపతి పెండ్లి

తిరుపతి బ్రాంచి ఎల్. ఐ. సి. అసిస్టెంటు మేనేజరుగావున్న వెంకటగిరీయుడు శ్రీ కొరవలూరు భాస్కరయ్య కుమార్తె శాంతి బి. ఎ., వెంకటగిరి రవిమ్యాశాలీయుడుగా అకాలంలో ఇహలోకాన్ని వీడిన సద్గుణశీలి స్వర్గీయ రాయసం రామసుబ్బయ్య కుమారుడు ఆంధ్రా బ్యాంకి ఆఫీసరుగా ఒంగోలులో పనిచేస్తున్న హరేంద్ర బి. కాం. పరిణయం ఫిబ్రవరి 8 తేది తిరు రాసూరు రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగింది. ★

స్త్రీల ఎగ్జిబిషన్

(5 వ పేజి కొరవ)

ప్రదర్శనకు వచ్చేవారిలో పురుషుల సంఖ్య అధికంగావుంది. రోజుకు పాతిక మువ్వయి మంది స్త్రీలుకూడా రాకపోవడం, నిర్వాహకులకు నిరుత్సాహం కల్గించి తీరుతుంది కదా।

స్త్రీజాతిని జాగృతం చేసేందుకు జరిగే ఇటువంటి ప్రయత్నాలను స్త్రీ పురుష వ్యత్యాసం లేకుండా ప్రోత్సహించడం అవసరం; సిద్ధ కులాలు ... తేదీ మా అభినందనలు.

— మా ప్రత్యేక విలేఖరి

Edited, Printed & Published by N. Dolandra Prasad at the Zamin Ryot Press, Nellore-524001